# తాకని కిరణాలు

రచన: శ్రీమతి ఎం. సత్యవతి

(గత సంచిక తరువాయి)

ఆ చిన్నారి లేతమనసు ఆలోచించి ఆలోచించి ఎప్పటికో నిద్రాదేవి బడిలోకి లాక్కున్నది.

'సైన్యాధిపతీ!'

'చిత్తం మహామంత్రి.'

రాజుగారు ఆజ్ఞానుసారము యీరోజు రాజకుమారులను వేటకు తీసుకువెళ్ళుటకు తగిన ఏర్పాట్లు చేయుము.'

'అట్లే చేసెదను.'

'ఆహా! ఏమి దృశ్యము అన్నలారా ఇదుగో చూడుము, ఈ చెట్లు ఎంతబాగున్నవో, ఈ ఫలములు రుచిచూస్తే, ఎంత రుచికరముగా ఉండునో రండి.

ఛీ! మనం రాజకుమారులం, ఇటువంటి కాయలు మనము తినగూడదు. మనము వచ్చినది వేటకోసము. ఆ! పదండి ఆ చెరువులో ఏమి చిత్రమో చూసివద్దము.

ఆహా! ఈ చేపలు ఎంత బాగున్నవో ఇవి మనతండ్రిగారికి చూపించిన సంతోషించి బహుమతులు ఇత్తురు

ఆ! ఇది నాచేప, ఇదుగో ఇది నాచేప, ఉండండి తీసి మనము భవనానికి పోదమురండి.

నాయనలారా వచ్చితిరా? మీ కొరకే ఎదురుచూస్తుంటిమి రండి, బోజనము చేయుదురు. అన్నలారా మన చేపలు రేపు బాగా ఎండలో వేయుదము. ఎవరు చేపలు ఎండిన తరువాత మనప్రతాపములు నాన్నగారికి తెలుపవచ్చును.

అన్నలారా రండి రండి ఎండ బాగా కాస్తోంది. మన చేపలు ఎండవేయుదము. ఆ! ఆ! ఆగండి అందరము ఒకేసారి వేయుదము. దాసీ! ఈ చేపలుతెచ్చి ఒకేసారి ఇక్కడ పరచుము.

ఇక సాయింత్రమువరకు ఎండనిచ్చి వచ్చి చూదము రండి. మనము ఈలోగా తోటలోకి ప్రవేసిద్దము.

అరెరె! నాచేప ఎండలేదే భలే! భలే! నాచేప ఎంచక్కా ఎండిందో నేను మంచిచేప తెచ్చాను కనుకే బాగా ఎండింది. ఆ! మనందరి చేపలు ఎండేయి. తమ్ముడు చేప ఎండలేదర్రయో. భలే! భలే! తమ్ముడు చేప ఎండలేదు. చచ్చు సరుకుచేతగానివాడు ఆ! ఆ! నాచేప ఎండలేదు. నాచేప ఎండలేదు.

'బాబు, కృష్ణా ఈ పాలుత్రాగు నాయినా ఏమిటి అలా, కలవరిస్తున్నావు? లే, పాలుత్రాగు.'

'ఆ_ఆ_ఆ. ఉండమ్మ నాచేప ఎండలేదు ఊ_ఊ నేను తాగను. ఊహు! నేను తాగను'_కల చెదరిన, కనిపించని బాధ తలుక్కుమనే గుండెతో మత్తువదలని కళ్ళతో చూస్తూ అన్నాడు కృష్ణ.

'కలలో ఒడిపోయానని బెంబేలు పడిపోతావేమిట్రా, తప్పాకదూ! నీ చేపే ఎండి వాళ్ళచేపలు ఎండక నిన్ను చూసి ఈర్ష్యపడతారులే, లేచి పాలుత్రాగు' బుజ్జగించే దోరణిలో నీదే విజయం అన్నట్టు అంది.

'అమ్మా మరి ఆ ఒక్క చేప ఎందుకు ఎండలేదు?'

'ఏదీ నీ కలలోని చేపేనా! అవంతా కల బాబు. కలలన్నివట్టి అబద్ధాలే, నమ్మగూడదు.'

'అది కాదమ్మా రాత్రి బామ్మ చెప్పినకథలో గూడ రాజకుమారుడు చేప ఎండలేదని చెప్పింది' అంటూ ఆశగా చూసాడు తల్లివంక.

'ఓ అదా నీకు రేపట్నుంచి మంచి కథలే చెప్తానులే' బామ్మ చెప్పిన లాంటి కథలు చెప్పనులే, నీకిష్టమైన కథలే చెప్తాలే'

మరి ఈ పాలుత్రాగెసెయ్యి. ఆ, అదీ, అలా తాగాలి, ఆ, ఏదీ ఒక ముద్దిచ్చి బజ్జో. అంటూ రమ కొడుకుని ఒడిలో లాక్కొని ముద్దాడి జోకొట్టింది.

మనసనేది గాజు పళ్లెంలాంటిది. దానిపై ఎటువంటి రాయి విసరిన అది ముక్కముక్కలై పగిలిపోతుంది. దానిని అతికే మార్గం ఉండదు. ఒకనాటి సంఘటన మనస్సులో మ్రాన్పడిపోతే జీవితంలో జరిగే కాలాన్ని ఆనాడు జరిగిన సంఘటన ఒకే త్రాసులో తూగినట్టు భావిస్తాడు.

ఆ చిన్నారి మనసుకు చిన్నగాయము క్షోభపెట్ట సాగింది. దీనిని మార్చటము ఆ తల్లికే కాదు గదా ఈ ప్రపంచాన్ని సృష్టికరింపజేసిన దేముడుకూడ మార్చలేడు దెబ్బతగిలి రక్తంకారిన కట్టుకట్టి మాన్పవచ్చును గాని తెలియని లేత మనసుకు తగిలిన గాయాన్ని అరికట్టలేరు. ఆ అమాయకపు జీవితాన్ని చెరగని ముద్ర వేసింది.

రోజులెంత వేగంగా దొర్లిపోతున్నాయో, కాలాను గుణ్యంగా అన్నా తెల్లెలిద్దరూ నాటిన మొక్కలు ఏపుగా పెరిగినట్లు చెట్లవలె ఎదుగుతున్నారు.

♦ ♦ ♦

ఆ రోజే రిజల్ట్సు పడతాయని తెలియగానే ఎందుకో రమాదేవి మనస్సు సంతోషంతో ఉరకలు వేస్తుంది. పిల్లల కిష్టమని మైసూర్ పాక్, సేమ్యా పాయసము తయారుచేసింది.

రమణి ఇంట్లో కూర్చొని ఏదోనవల చదువుతుంది.

'అమ్మా! అమ్మా, రిజల్ట్సుపడ్డాయమ్మ నేను బి. ఎ. ఫస్టుక్లాసులో పాసయ్యానమ్మ ' అంటూ పేపరును క్రింద పడేసి తల్లిని అమాంతంగా పసిపిల్లాడిలా వాటేసుకున్నాడు. సంతోషంతో మాటలు రాక కొడుకు బుగ్గలు తడిమేసింది అప్పుడే వీధిలోంచి వస్తూ ఇంట్లో కాలు పెడుతూ 'ఏమే, రమా! నీ కొడుకు బి.ఎ. ఫస్టుక్లాసులో పాసయ్యాడు.' అంటూ ఎదురుగా ఉన్న కొడుకుని చూసి—


REGD. TRADE MARK




* చిరకాల మన్నిక * చక్కని అల్లిక
* శ్రేష్ఠమైన రకం * తక్కువ ధర

వీటి అన్నిటికి

రోహిణీ బనియన్లు

ప్రసిద్ధి చెందినది.

వివరములకు

ROHINI KNITTING COMPANY

3/28, Kangeyam Cross Road.

TIRUPUR-4.


'ఆహా! అయితే అప్పుడే ఈ వార్త మీ అమ్మ చెవిని వేసావన్నమాట.'

అది సరేగాని నువ్వు 'ప్లీడరు తప్పకుండా చదివాలోయ్' కొడుకు ముఖంలోకి చూస్తూ అన్నాడు.

'అదే నేననుకుంటున్నానండి' అంటూ మనసులోని సంతోషాన్ని బయటపెట్టాడు. కృష్ణా! రా, నీకోసం ఇష్టమైనవి చేసాను. తిందువుగాని రమణీ! మీ అన్నయ్య పాసయ్యాడే,' సంతోషంతో అంది.

ఆనాడు ఆ యిల్లు సంతోషానుభూతులతో నిండి పోయింది.

'సీతా! సీతా! నేను పాసయ్యాను తెలుసునా!

'ఆ చెప్పావుగా, మరి ఏమిస్తావు.'

'ఇచ్చేందు కేముంది. అన్నీ ముందే తీసుకున్నావు.'

'అబ్బో అయితే పెళ్ళెప్పుడేమిటి.'

'సీతా నీకా విషయమే చెప్పాదా మనుకుంటున్నాను. నా బి. ఎల్ పూర్తయి స్థిరపడిన తరువాత తప్పకుండా నిన్ను పెళ్ళిచేసుకుంటాను' అంటూ దగ్గర, బోయిన కృష్ణని దూరంగా తోసి 'ఛీ! పో! అంటూ పారి పోయింది.

చిన్ననాటి స్నేహితురాలు సీత.

అలసిన మొహంతో ఇంటికి వెళ్ళే ఆతురతతో కాలేజీ వెలుపల నిల్చున్న కృష్ణని చూసి కళ్ళతోనే పలుకరిస్తూ ఇంకా మీ కారు రాలేదూ? కొండచిలువ ఎదురునున్న వస్తువుని మింగేయటానికి తెరచిన నోరులా అప్పటి కప్పుడే మేఘాలు ఆకాశాన్ని మింగేస్తున్నాయి.

ఆ మాటకు ప్రక్కకు తిరిగిచూసి 'ఆ, ఇంకా కారు రాలేదు. అదే చూస్తున్నాను. ఆకాశం చూస్తుంటే వర్షం వచ్చేటట్టుంది.' అంటూ పైకి చూసాడు.

పదినిముషాలు తరువాత 'ప్చ్' ఇంక ఈకారు రాదు. డ్రైవర్ లేడేయ్! పద సీతో కలిసేవస్తాను.' అంటూ సీతతో నడుస్తూ వుంటే తనకేదో తెలియనిబాధ కాలుకి కలిగింది.

'ఒరేయ్ భలేగున్నాదిరోయ్ ఈ రోజు కృష్ణారావు రావుగారు సీతమ్మతో వెళుతున్నాడురోయ్!' ఈలలు వేసుకుంటూ ఎగతాళిగా విసిరినమాటలకు, కుర్రాళ్ళను మనస్సులోనే తిట్టుకుంటూ సీత, ప్రక్కగానడుస్తున్న కృష్ణ మొహంలోకి చూచి నవ్వింది. ఇంతలో చిన్నవాన,

యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్స్.
కార్యాలయము పెద్దబజారు తిరుచిరాపల్లి-8
చంద్రా క్వాలిటి వజ్రములు
ఆభరణములకు ప్రసిద్ధి చెందినవి
అన్నివూళ్లలో షరాబుష్యాపారులవద్ద దొరకును.
నమ్మకమైన కీలాట్లు
ప్రొప్రయిటర్లు:-
మోతి.S. రాజగోపాల్ శెట్టి
M.S. క్రిష్ణమూర్తి శెట్టి
N. ఆదినారాయణ శెట్టి
N. రంగరాజులు నాయుడు

జల్లుగా పడి నారాజ్యం-నేనేమైనా చేస్తాననుకుంటూ పెద్దగా ప్రారంభమైంది.

తడిసి ముద్దయైవస్తున్న కూతురి వంక చూస్తూ ఆత్రుతతో 'అయ్యో, తల్లీ తడిశాంవే!' అంటూ సీతప్రక్కగా నడుస్తున్న కృష్ణనిచూసి 'నీవు కూడా తడిశావా బాబు! అయినా మీ కారేమయింది నాయినా'

అంటూ ఆప్యాయంగా పలుకరించింది.

'ఈరోజు ఎందుకనో రాలేదండీ' మరి వెళ్తానండీ' అని సమాధానం చెపుతూ వెళ్ళబోయిన కృష్ణనిచూసి, ఇంతవానలో తడిచి వెళతావా! తగ్గాక వెళ్లుదువులే, వేడి కాఫీ చేసి తెస్తానుండు. కూర్చోనాయనా అని కుర్చీ చూపిస్తూ వంటగదిలోకి వెళ్ళారు మంగాయమ్మగారు.

వర్షపు హోరు తగ్గుముఖం పట్టింది. ఇక అట్టే సేపు తడి బట్టలతో అక్కడ కూచోలేక 'వర్షం తగ్గిందండీ వెళ్లోస్తా'నంటూ బయలుదేరాడు.

'మంచిది బాబు' అంటూ గుమ్మంవరకూ వచ్చింది.

♦ ♦ ♦ ♦

రోజూ ఆలస్యంగా వస్తున్న కూతుర్ని చూస్తూ 'ఇంత ఆలస్యంగా వస్తున్నావేమి టమ్మాయ్, ఎక్కువగా మందలించలేని ధోరణిలో అవగలిగింది మంగాయమ్మ గారు.

'లేదమ్మా కృష్ణ బీచ్‌కి రమ్మంటే ఆ దారినే వెళ్ళాను' పుస్తకాలు టేబుల్ మీద పెడుతూ అంది.

ఆ రాత్రి భోజనాలయిన తరువాత పడక గదిలోకి అడుగుపెడుతూ గాఢ నిద్రలో నున్న కూతురివంక చూస్తూ ఏకళంకము తెస్తుందో ఏమో మా వంశాన్నే లేదు.' అనుకుంటూ కూతురు తలపై అదిమింది.

మధ్యాహ్నం భోజనంకై కూర్చున్న సీత అమ్మానీవు కూడ కూర్చొని భోంచెయ్యమ్మా'! నీవు తిను, మీనాన్న ఎప్పటికొస్తారో? ఏమో! పదిగంటలకల్లా వస్తానన్నవారు ఇంకా తిరిగి రాలేదు.' అంటూ కంచువేసి భోజనం పెట్టింది.

'అదిగో నాన్నవచ్చేసారమ్మా' సంతోషంతో అరిచింది సీత. కాళ్లు కడుక్కోటానికి నీళ్లు తెచ్చి 'భోజనానికి రండి. మీకు అమ్మాయితో పాటే వడ్డించేస్తాను' ఆప్యాయంలో పలకరించింది.

పప్పువేసుకుంటూ మనం త్వరలోనే పప్పన్నంపెట్టేస్తాము లాగుంది.

అమ్మాయి చాలా అదృష్టవంతురాలే!

'త్వరగా చెప్పుదురు అబ్బాయి బావుంటాడా? ఏం పేరు?'

ఏం చదువుకున్నాడండీ'

'ఉండవే అలా కంగారు పడిపోతావేం, మన అమ్మాయికి అన్నివిధాల తగినవాడే, బి. ఎ. చదువుకున్నాడు. పేరు రాజారావు. కంపెనీలో మేనేజరుగా ఉంటున్నాడు. ఈనాటి ఆదర్శాలబట్టి అమ్మాయినిచూసి నచ్చినట్టయితే కట్నం లేకుండా చేసుకుంటాడట, ఇక ఎల్లుండే చూసుకోటానికి వస్తున్నారు. ఆ పైన అమ్మాయి

ఇష్టం' భోజనం ముగిస్తూ తన ఇష్టాన్ని కూడా బయట పెట్టాడు. ఇదంతా అర్థంకానట్టు చూస్తున్న సీతా మాటలు ముగిశాక ఇది నా విషయమే',గుండెలు గుబేల్ మంటూంటే గోడకు చేరగిలబడింది.

ఆ రాత్రి తల్లిదగ్గరకు మెల్లగా చేరి తన మనసులోని మాటను బయటపెట్టింది.

"నీకు ఎలా చెప్పాలో అర్థంకావటంలేదు. నేననుకుంటూనే ఉన్నాను ఇటువంటిదేదో తెస్తావని, అయినా నిన్ను ప్రేమించాడన్న మాటేగాని పెళ్ళిచేసుకుంటాడనుకున్నావా? డబ్బున్న వాళ్ళంతా ఇంతే, పేదల ఆడపిల్లలనే సుకుమారమైన పువ్వులతో ఆడుకుంటారు. వాళ్ళమ్మ ఆ అబ్బాయికి ఏదో సంభంధము నిశ్చయిస్తున్నారని నాకింతకముందే తెలిసింది. నీకు తెలియక గాదు. మనం వాళ్ళతో సరితూగలేమని నీకు వేరే చెప్పనక్కరలేదు.

ఈ సంగతే వింటే మీ నాన్న నిన్ను ఈ విధంగా పెంచినందుకు నన్ను నిన్ను నిలువునా చీల్చేస్తారు. అన్నీ తెలిసి ఇటువంటి వాటిల్లో దిగాలి. ఇలాంటి అమాయకుల ఆడపిల్లల జీవితాలను మోసంచేసే ఈ మగాళ్ళను దేముడు వాళ్ళకేం పశ్చాతాపం కలిగిస్తాడో ఏమో' తను కూతురు అక్కడకు ఏ భాగం పంచుకోదన్నట్టూ, మాట్లాడింది.

కన్నీళ్ళను పమిటిచెంగుతో తల్లికి కనపడకుండా తుడుచుకుంటూ అక్కడనుండి లేచి పోయింది.

♦ ♦ ♦

సాయంత్రము కాలేజీ నుండి బయటకు నడుస్తున్న సీతను చూసి 'సీతా! సీతా ఒకమారు నీతో ఒక విషయము మాట్లాడాలి' అంటూ సీతవైపు పరికించి-చూసాడు.

'ఏమిటి చెప్పు' అన్నట్టు చూసింది.

మరలా, తనే ఇలాగంటూ ఉహూం!'ఇక్కడ కాదు బీచ్‌లో మాట్లాడుకుందాం.'

సరే నన్నట్టు తలూపింది. కాని మనసులో ఏదో సంకోచము బలంగా లాగుతుంది.

ఇసుక తిన్నెపై ఒక-చోట కూర్చున్న సీతకి కొంచెం దూరంలో జరిగి కూచుంటూ.

'ఈనాడు నీతో ఒక విషాదమైనవార్తను చెప్పటానికి మనసు శంకిస్తూంది?'

'పరవాలేదు చెప్పండి' వినే కుతూహలంతో ఆడిగింది. నిన్న రాత్రి, మా అమ్మా, మా అందరికి నెయ్యివేస్తూ, ఈ సంవత్సరం ఏదో అయిందనిపిస్తే ఆ తాళాలు కోడలిచేతి కప్పగించి హాయిగా ఉండొచ్చండి'

'ఏమిటో అర్థంగాక చూసాను.' ఏమిటిరా ఆలా చూస్తావు నీ విషయమే. రమణికి ఎలాగు ఆ సుందర్రావు గారు సంబంధము నిశ్చయమైంది. వాళ్ళ చెల్లిలిని నిన్ను చేసుకోమంటున్నారు. అంతగా చదువుకో లేదనుకో అయినా పిల్ల బాగ ఉంటుంది. తను చెప్పవలసిన. దంతా చెప్పేశా ననుకుంటూ కొడుకు మొహంలోకి చూసింది.

'నాకిప్పుడేం తొందర, చెల్లులుకి చేసెయ్యండి' నావిషయము అప్పుడే తీసుకురావడం అంత మంచిది కాదనుకుంటూ చెప్పేను.

వాళ్లు మీ చెల్లెలినే చేసునుంటామని పూరుకుంటే నాదేముంది నాయనా నీ వెప్పుడు చేసుకుంటే.




గమనింపుడు ! గమనింపుడు !!

మీ మేలుకొరకు గమనింపుడు !!!

మీకు ఆకలి లేకున్నను, జీర్ణశక్తి లేకున్నను, ఎముకలు మాత్రము తెలియుచుండునట్లు, శరీరము కృషించియుండినను, కన్నులు గుంటలు పడినను, జ్ఞాపకశక్తి కొంచమైనను లేకుండినను, మలబద్ధముచేత బాధపడుచుండినను, ధైర్యము, చురుకుదనము లేకుండినను, శుక్లము బొత్తిగా లేకుండినను, మేహరోగంచేత పీడింపబడి యుండినను మాయొక్క "ఆనంద కుసుమాకర లేహ్యం"మును తెప్పించి పుచ్చుకొందురేని 6 వారములలోగా వ్యాధులనుండి తప్పించుకొని సౌఖ్యము పొందగలరు.

కేటలాగు ఉచితము. 200 గ్రాములకు రూ 3-50.

మలయాళ మెడికల్ హాల్. (రిజిస్టర్డు) పి.బి. నెం.27, 189, వకీల్ కొత్తవీధి, మధురై (S.I.)




కాని వాళ్ళకి నిన్ను అల్లుడుగా చేసుకోలవానుకుంటున్నారు. రమణిని చూసి వాళ్ళన్నిటిలో ఇష్టపడినా ఈ షరతుపెట్టి 'అలా అయితే మేం చేసుకుంటాం'

అనుకుంటూ వెళ్ళారు. ఆ తరువాత నీ యిష్టం అనుకుంటూ ఆ భారం నాపై వేసింది.

రమణికి ఇంతకంటే మంచి సంభంధము దొరకదనిపించింది. ఎందుకంటే దానికి చదువబ్బలేదు. కనీసము ఎస్. ఎస్. ఎల్. సి అయినా పాసవలేదు.

ఇంతకంటే మించింది ఎవరైనా చూస్తే ఆకర్షించేటటువంటి సొగసుకాదు.

ఇది ఏవిధంగా పరిష్కరించాలో నాకు తోచటం లేదు.

ఇటు చూస్తే నీకిచ్చిన మాట, రెండో వైపు నా చెల్లెలు జీవితం, రెండు సమస్యలమస్య ఇరుక్కున అంశము వాడిని.

ఒక్కొక్కమాట వింటుంటే సీత మనస్సులో ఒక్కొక్క అగ్నిపర్వతం బ్రద్దలై పోతున్నట్టుంది.

ఇక కన్నీళ్ళను ఆపుకోలేక 'ఇంతలా మోసంచేసేది నీ కృష్ణేనా?

అయినా నీవు తొందరపడి ఈ స్నేహం చేసావేమో?

అమ్మ చెప్పినమాటే నిజం!

తెలుసుకో? యీ డబ్బున్నవాళ్ల తీరే అంత; నన్నొక ఆట బొమ్మగా చూసాడు, తెలిసీ తెలియని నీ చిరువయసులో కొమ్మనాటి నీరు జల్లాడు: అది మొగ్గ తొడిగి పూవు కాయకముందే తెరచి వేసాడు.

ఇవు డేమంటావ్? ఏం చేస్తావ్?

ఏది దారి? ఎక్కడ నా గమ్యం?

యక్ష్య ప్రశ్నలతో పీడిస్తున్న మనసుకు జవాబీయలేక, ప్రేమించినవాడిని తప్పుదారిగా అర్థంచేసుకొని మరేం మాట్లాడలేక అక్కడనుండి వడివడిగా నడవసాగింది.

'హుం! సీత నన్ను అపార్థం చేసుకుంది' నన్నొక మోసగాన్నిగా తలచింది,

అయినా ఆమెలో తప్పేంలేదు. ప్రతీస్త్రీ తనని గాఢంగా ప్రేమించిన వ్యక్తిని కోరుకుంటుంది. కాని అది జరగనివేళ మనస్సు వేయి ప్రక్కలైపోతుంది. సరిగ్గా సీత జీవితంలో అదే జరిగింది.

నా పాపానికి ప్రాయశ్చిత్తంలేదు.

జీవితంలో మొదటిమెట్టు దగ్గరే దెబ్బతిన్నాను.

వికలమైన మనస్సుతో శీత వెళ్ళినవైపే చూస్తున్నాడు.

♦ ♦ ♦ ♦

ముహూర్తాలు నిశ్చయమైయ్యాయి. ఇరుపక్షాలు వారు అన్ని హంగులతో పెళ్ళి ఘనంగా జరిపించారు. కూతురుని అత్తవారింటికి పంపి కోడలుని తీసుకొచ్చింది రమాదేవి.

ఆ ఏడే సీత మెడలో రాజారావు తాళికట్టాడు.

చదువు పూర్తిచేసి వకాల్తా పుచ్చుకున్నాడు. కృష్ణ రగిలిన మంట, మండి బూడిదైమిగిలినట్లుగా తన మనస్సులోనున్న విషాద తలపులని ఇప్పుడిపుడే దూరం చేసుకుంటున్నాడు. కృష్ణ.

ఆరు నెలల తరువాత ఆ రోజు రాత్రి భోజనాలయిన తరువాత తీరగ్గా రాజశేఖరం దగ్గర కొచ్చి తనకోడలు ప్రతిభ తెగదంచేస్తుందిభర్తముందు.వీడు పెళ్ళయి మనకే అవాంతరము తీసుకొస్తాడో అనుకున్నానుగాని, కొడుకు, కోడలు అన్యోన్యంగా ఉంటున్నారుసుమంటీ మరీ విచిత్రంగా చెప్పింది రమాదేవి.

'అదే నేను మనసారా కోరుకుంటున్నా'నన్న భర్తతో 'మరొక విషయం, మనకి మనుమడు పుట్టబోతున్నాడు!' అంది సంతోషాతిరేఖలు మొఖంపై చూపిస్తూ.

'ఇక మనకే లోటూలేదు. చల్లని కరుణ ఆ భగవంతుడు చూపించా'డంటూ భర్తపాదాలముందు వచ్చి కూర్చుంటూ, రెండు సంతోష బిందువులు రాల్చింది.

♦ ♦ ♦


తెల్లతెల్లవారుఝామున రమాదేవి హడావిడిగా తిరిగేస్తుంది. భయాందోళనలు మొహంపై కన్పిస్తున్నాయి.

కారులో తూలుతున్న శారదను పట్టుకుంటూ ప్రక్కన కూర్చున్న కృష్ణకు మనసులో ఎంత చేరువవుతున్న రామానంద్ హాస్పిటల్ దూరం కాసాగింది.

పేషంట్లని చూస్తున్న నారాయణరావుగారు దగ్గరకు పరిగెత్తుకుంటూవచ్చి 'డాక్టర్ నా శారదని రక్షించండి! నా శారదను కాపాడండి' మనసులోని భయంతో మాటల వేగంతో అన్నాడు కృష్ణ.

'నా శాయశక్తులా ప్రయత్నిస్తాను! ఆ తరువాత దైవాదీనం' అని నొక్కి పలుకుతూ ఆపరేషన్ థియేటర్‌లోకి అడుగుపెట్టాడు డాక్టర్ నారాయణరావు. రెండుగంటల తరువాత నారాయణరావుగారు బయటకొస్తూ సారీ! మిస్టర్ కృష్ణ, ఆపరేషన్ చేస్తేగాని బిడ్డ బయటపడలేదు. బిడ్డమాత్రమే దక్కింది,' తన విధి నెరవేరుస్తూ అన్నాడు.

ఆంధ్రప్రదేశంలో అన్ని షాపులలోను దొరుగుచున్నది
గోపాల్ పళ్ళపొడి



# గులాబి గన్నేరు

రచన: కుమారి ఉషారాణి

జీవితము ఎంత విచిత్రమైనది. తను ఆశించినది ఆనాడు పొందలేక పోతానేమోనని ఎంతో వ్యథ చెందింది. కాని... కాని నిజంగా ఎంత మధురమైనది. యీరోజు కలలన్నీ ఫలించి తన ఊహకి ఒక చక్కని రూపు రేఖలు కల్పించింది. యీరోజు యీరోజు కోసమే ఎన్నాళ్ళగానో ఎదురుచూసింది సరోజా. పి. యు సి. సెకండు క్లాసులో పాసయ్యానని ఆనందించిన తన మనస్సే బి. ఎ.లో చేరలేక పోతానేమోనని బాధ పడింది. దైవ మనుకూలించింది నేను బి. ఎ. లో చేరగల్గాను. క్రీచు గొంతుకలో కారు సడెన్ బ్రేకు వేయడంతో సరోజా యీలోకములోకివచ్చి పడింది.

కంగారుగా కళ్ళను నాలుగువైపులకు తిప్పింది. నయ్యమే ఎవరు తనవైపు చూడ్డములేదు. కాళ్ళు గడ గడ వణుకుతున్నాయి. ఏమండీ కొంచము చూస్కోని నడవండి అంటూ కారును స్టార్టు చేసాడు డ్రైవరు.

ఛీ...ఛీ ఏమిటి ఈ ఆనందము యీఆలోచన ప్రొద్దుట్నుంచి ఆలోచిస్తున్నా తెగ వేమిటి అనుకుంటు వెళ్ళి పోతున్నా కారువైపు చూసింది సరోజా. కారు అద్దాల్లోంచి లోపలివ్యక్తులు స్పష్టంగా కనిపిస్తున్నారు. ముందుసీట్లో డ్రైవరు, వెనకసీట్లో ఉన్న స్త్రీ ఒంటి మీద ఉన్న పమిట సీతాకోక చిలకవు మల్లే గాలికి ఎగురుతూ అద్దాలను ఢీకొంటుంది. అమ్మయ్యా! అనుకుంది, సరోజా మనుసు. కార్లోకూడా ఎక్కువమంది వ్యక్తులు లేకపోవడముతో.

లంచ్ టైంలో ఒంటరిగా కూర్చొని సైలెంట్ రీడింగు చేస్తున్న సరోజకు, మనిషి అలికిడి తలెత్తి చూసి ఆశ్చర్య చకితురాలైంది.

'సారీ! మీ స్టడీకి డిస్టర్బు కల్గచేసానంది. అవతల కంఠము సుకుమారంగా.' 'పరవాలేదురండీ' అంటు తన ప్రక్కనస్థలము చూపించింది సరోజా 'మీరు నన్ను గుర్తుపట్టారనుకుంటాను నేను యీకాలేజికి ఈ పరిసరాలక్కి కొత్తదాన్ని' అంది సర్దుకు కూర్చుంటు_

'ఔను మిమ్మల్ని చూసినప్పుడే అనుకున్నాను క్రొత్తగావచ్చారని' అంది పొడిగా సరోజా.

'పొద్దుట మా కారు మీకు రాసుకొని వెళ్లింది. ఏమన్నా దెబ్బలు'...అంది సంశయంగా.

'అహ లేదు' 'క్షమించండి మా డ్రైవరు కొంచము దుడుకుమనిషి దానికితోడు డ్రైవింగుకి కాస్త కొత్తవాడు.' 'డైవరుదే అంతా తప్పంటే నేనొప్పుకోనుసుమండి_నా తప్పుకూడ లేకపోలేదు' అంది కొంచసిగ్గుగా సరోజా.

'ఒరేయ్ గులాభి డ్రస్ బాగుంది కదూ, అంతా మేచింగే. లేత గులాభి పంజాబిడ్రస్. గులాభిరంగు రాళ్ళసెట్ నిజంగా ఒంట్లోకలిసి పోయాయిరా ఆ నగలు కాస్తా.' 'ఒకేఫూల్స్ యీ విడగారి డాబుదర్పం బట్టల మీద చూపాలిగాని రోజు కొక గులాభిపువ్వు తెంపి జడలో పెట్టుకోవాలా ఏం?' అన్నాడు రంగధామము నోట్లో ఉన్న మిగిలిన సిగరెట్టును నేలకేసికొట్టు. గాలి వాటుగా వినవచ్చిన ఆ మాటలకు తలెత్తి చుర చుర చూసింది వీణాధరి.

'సరోజా యీరోజు మాయింటికి రావాలి.'

'ఏమిటి సంగతి' అంది నోట్లోంచి పెన్ను కేప్ తీస్తు.

'నువ్వే చెప్పుకోవాలి.' 'నేనా!' 'ఏమైన ఉంటుం దబ్బా.'

'అబ్బా లేదు డబ్బా లేదు'

---

'డాక్టర్!' అంటూ గట్టిగా అరచి క్రిందతూలి పడబోయి స్తంభాన్ని అనుకున్న కృష్ణ మనసు వేయి ముక్కలైపోయింది. 'నా బ్రతుకు' సర్వనాశనమైపోయింది.

కోరుకున్న ప్రేయసికి దూరమై తనదనుకున్న భార్యకు గాకుండ మిగిలిపోయాను.

నేనేం కావాలి?

నాకెందుకీ పరీక్ష?

నేనెవరికి అపకారం చేశాను?

నాపై ఆ దేముడు కెందు కింత క్రోధము?

అంతే!

సర్వ జనాధరణుడు అందరిపై చూపినట్లు నాపై 'తన కిరణాలు ప్రసారింపచేయలేకపోయాడ'నుకుంటూ పిచ్చిగా వీధుల వెంబడి పరుగెత్త సాగాడు.